**Eenadu**

# వచ్చేనెల 23న కానిస్టేబుల్ రాతపరీక్ష

**ఈనాడు, హైదరాబాద్:** సివిల్, ఏఆర్, ఎస్‌పిఆర్, టీఎస్‌ఎస్పీ, ఎస్‌పీఎఫ్, విపత్తు నిర్వహణ విభాగాల్లో కానిస్టేబుల్ పోస్టులకు అక్టోబరు 23న (ఆదివారం) తుది రాతపరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ పోలీసు నియామక బోర్డు ఛైర్మన్ పూర్ణచందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన తేదీలను తర్వాత ప్రకటిస్తామని వివరించారు.